*దరిద్రమూ, క్రమశిక్షణా రాహిత్యమూ తప్పుదారిలో ప్రవేశ పెడితే, ఆదౌర్భాగ్యులు ఆత్మవంచన చేసుకుని బ్రతకాలనుకున్నా, నిష్ఠురమైన నిజం విషాదాంతం చేయక తప్పదు.*




రవి ప్రతి సినిమా మొదటి ఆట థర్డ్‌క్లాస్ సీట్లో కూర్చొని చూస్తూ, ఆ బొమ్మల సామీప్యంలో తనే ఆ స్క్రీన్ మీద హీరో అని భావిస్తూ తను రవిని అని మరచిపోతుంటాడు. సినిమా హీరో లాగ అతని చెవులను అతని వెంట్రుకలు కప్పేశాయి. అతని స్నేహితులు అతన్ని హీరో అంటే మురిసిపోతాడు అతని సంపాదన ప్రతీ సినిమా థర్డ్‌క్లాస్ టికెట్ మీద బ్లాక్ చేసినదే. డబ్బు జేబులో పడగానే త్రోవలో ఉండే ఫాన్సీషాప్‌లో బొమ్మల వంద రూపాయలు కొనిసూరున్న అంకెను జేబునుంచి కనపడేలా బయటకి పెట్టి సంపాయించిన డబ్బును పొరా డబ్బుల గురించి ఎదురుచూసే తండ్రి చేతుల్లో పోసేందుకు. రాత్రి పదిగంటలప్పుడు యింటివైపు నడుస్తూ కనిపిస్తాంటాడు.

*　　*　　*

సాయంత్రం అయిదు గంటలు.

రవి క్షణంక్షణం వేగం హెచ్చిస్తూ - గార్డెన్ గేటు దగ్గిరకు చేరుకున్నాడు. గేటు దగ్గర ప్లాస్టిక్ గాగుల్సు జేబులోంచి తీసి పెట్టుకుని. ఎగిరిపోయిన జుట్టుని అదుముకుని. అప్పుడే సెట్ మీదనించి అభిమానుల గురించి దిగిన యాక్టర్లా లోనికి వెళ్ళేడు. అతని స్నేహితులు అతన్ని చూస్తూనే పెద్ద సంచలనం కలిగిన వాళ్ళలా "ఈరో వచ్చేసేడు. ఈరో వచ్చేసేడు" అంటూ క్రొత్త ఉత్సాహం తెచ్చుకుని అతన్ని మెచ్చుకోలుగా "ఈరో నువ్వు వచ్చేవంటే గాన్ను గడియారం అయిదు కొట్టాల్సిందే. మన ఈరో అంటే వేము. వేము అంటే మన ఈరో" అంటూ అతన్ని పొగిడి "నీ సివాసనంమీద కూర్చో నువ్వు లేకపోతే అది ఒట్టి రాయిలాగ ఎట్టా కనపడుతుందో" అంటూ ఒక రాయిని చూపించేడు.

రవి రాయిమీద కూర్చొని "ఈరోజు కాశ్మీరునించి మనో డొకడు కాజూ పంపించేడు. ఫ్రెష్షు కాజూ. యిది దొరకటం కట్టం. మనోడికిమనంఅంటే వోరేతెలుసు అంతుకే అబిమానం. అందుకే అంతదూరంనించి పట్టుకొచ్చిండని. మీరూ తీసుకోండి" అని జేబులోంచి తలో రెండు బటానీలూ తీసి యిచ్చేడు. అందరూ ఆనందంగా అందుకున్నారు. ఒక్క శంకర్ తప్ప.

"ఏంటి కలెక్టరు దిగులుగా కనిపిస్తున్నాడే."

"వానికి ఎప్పటిలాగ డబ్బు కట్టమేనేమో" అన్నాడు దాదా.

"నిజమేనా."

తలూపేడు కలెక్టరు.

"అడిగినాడికందరికీ అలా డబ్బు పారేయొద్దన్నానా? బిజినెస్ అంటూ చూడు ఎట్టా కట్లాల్లో ఎప్పుడూయిరుక్కుపోతావో. లచ్చలు వొచ్చేచోట ఏలు అయినా రాకపోత కట్టంకాదా?" అని "నీ డబ్బు వచ్చేదాకా యీ పదివేలూ వుంచుకో అని వొక రూపాయి తీసుకుని బొమ్మనోట్లను లెక్కపెట్టి. అందులో అది వుంచి శంకర్ చేతిలో పెట్టేడు రవి.

"వొద్దులే బిజినెస్ యవ ఆరంకి యిది ఏం సరిపోతుందిలే" అని. ఆ రూపాయతో ఎంత అపసరం వున్నా తిరిగి యిచ్చేసేడు."

కట్టం వుంటే మొగమాటపడకేం. అంటూ రవి రూపాయి జేబులో ఉంచుకొని. యియాలనాకో అయిడియా వచ్చింది. మనం

వోరి బిజినెస్ వాళ్ళు చేసుకుంటున్నామా. దానికితోడు అంరరం కలసి ఒకే బిజినెస్సు ఎందుకు సేయకూడదూ అంట.

"ఎటువంట బిజినెస్సు" కలెక్టరు అడిగేడు.

లచ్చల లచ్చల బిజినెస్సు. పబిలిక్కు అంతా ఎగబడి సూసే బిజినెస్సు. దేశం అంతా సెబాస్ అనే బిజినెస్సు. అని అందరి ముఖాలూచూసి "అసుంట బిజినెస్సు ఏది అనుకున్నారు. సినిమా బిజినెస్సు. అందరూ ఈ కాలంలో సినిమా తీస్తున్నారా. మనం కూడా ఎందుకు తీయకూడదు" అంట.

"సినిమా తీయడం అంటే కట్టం యీరో అందరూ కట్ట బెడుతారు"

"ఈ యీరోని కట్టబెట్టీవోల్లు యింకా పుట్టలేదు.

"అయితే తీసేద్దాం. యీరో యియ్యాల నువ్వు అందర్నీ బుక్ చేసు..."

"ఆల్లనే యీల్లనీ బుక్ చేసుకుని హీరో ఎప్పుడూ సినిమా తియ్యడు– యిందులో ఏసాలన్నీ మనోల్లే ఏస్సారు. ఏదైనా చిన్న ఏసాలు మిగిలితే అప్పుడు పెద్ద ఏక్టల్ల దగ్గరికి ఎల్లుదాం" అని.

గోల్డ్ మర్చంటూ. కలెట్టరూ. దాదా మీరంతా కట్టపడి యీలలు కొట్టి నేరుసుకున్నదంతా మనం మన సినిమాలో వాడుకోవాల. గోల్డుమర్చంటూ నువ్వు చూసిన ఆఖరి నాలుగు సినిమాలు చేర్చి కథ రాసేయ్ దాదా నువ్వు నాకన్నా కొంచెం పొడుగు అందుకే నీవు యిలన్. కలెట్టరు మన డేరెట్టరు. మనం అంతా సినిమా వోల్లం యియాలనించి కలెట్టరూ యిస్కీ తేరా ఈ సంతోషంలో.

కలెక్టరు ఖాళీ కుండను చూసేడు. తాగేసిన మైకంలో తంబ్డి తన్నేసి అంచులంతా విరిచేసిన ఆ కుండను హీరో తెచ్చుకున్నాడు అతని యింట్లోంచి. "రోజూలాగే యిస్కీ ఏంటి ఈ రోజు-స్కాచ్ తాగుదాం అంటూ ఖాళీ కుండను తీసుకుని బయలుదేరాడు పల్లా దగ్గరికి. సల్లా వచ్చిందేమో తిరిగి చూసేందుకు. అయిదు నిముషాల్లో నిండిన కుండతో వచ్చి ఖాళీ బీరు సీసాలను అందులో ముంచి హీరోకి గోల్డు మర్చంటుకి మొదట అందించేడు.

గోల్డు మర్చంటు నోటిలో సీసా వొంపుకొని "బలే మంచి సరుకే" అని గట్టిగా అని. కలెక్టరు చెవిలో "వారేయ్ సొంబేరెదవా. నీలు బీరు కంపు కొడుతున్నాయ్. సీసాలు కడగటం ఎప్పటిలాగే మరచిపోయేవు కదరా?" సీరియస్‌గా అని తిరిగి



విజయవాడ రోటరీ హాలులో ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ ఔత్సాహిక మిమిక్రీ కళాకారుల సమాఖ్య సమావేశంలో శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్‌గారు శ్రీ నేరెళ్ళ లక్ష్మణరావుకు సన్మానం చేసినప్పటి దృశ్యం

నవ్వుతూ గట్టిగా "కిక్ అంటే ఇలా యియ్యాలి."

అందరూ సీసాల్ని ఖాళీ చేశారు.

ఇంతలో గార్డెను గడియారం ఠంగ్ అంటూ అరగంట కొట్టింది. హీరో చెంగున లేచి - బిజినెస్సు పిలుస్తూంది. నాగురించి ఎందరు ఎదురు సూస్తున్నారో టాటా అంటూ బయటికి నడక సాగించేడు.

రవి థియాటర్‌కి వచ్చేటప్పటికి అప్పటికే బుకింగు మొదలయింది. రోజూ లాగే యీ రోజూ అందరి కంటె ముందు బుకింగ్ కిటికీ వద్దకు వచ్చి నిలబడిపోయాడు.

"వారేయ్ జులపాల ఎదవా లైనులో రాక అట్టా ఎగబడుతున్నావేంటి ఎనక్కిపో. అంటూ గుడ్లెర్ర జేసేడు. వొక మీసాల ఆసామి ఆ మాటల్ని ఎవరు లక్ష్యపెడతారు అన్న తేలికతనంతో వొకసారి ఆసామిని చూసి తల విసురుగా విసిరి కిటికీ దగ్గర చెయ్యి బెట్టబోయేడు రవి.

"ఇనపడలేదురా. అయినా అట్టా చెవుల మీద నించి ఎంటికలు. కప్పేసుంటే ఎట్టా యినపడుతుంది అంట. అందుకే నీలాంటి వాల్లకి యిట్టా చెప్పాలి అంటూ చొక్కాపట్టుకుని వెనక్కి లాగబోయేడు.

"నేను అంగరికంటే ముందొచ్చినా రాయి పెట్టుకుని అవతలకు వెల్లా. చొక్కా వొదులు చిరిగిపోతుంది. అంటూ అరిచేడు రవి.

"ఈ కబుర్లన్నీ చెబుతానంటావు కాని కదలనంటావ్ నువ్వు యిట్టా యింటావా అంటూ గట్టిగా లాగాడేమొ పాతచొక్కా ఎన్ని చోటల చిరిగిపోయిందో అన్నీ కలిపి పర్ అన్న శబ్దంతో ఒక్కటయేయి. ఇంతలో వెనకవున్న పోలీసు రవి మెడ పట్టుకుని గేటుదాకా తీసుకువచ్చి "పోరా" అంటూ వదిలిపెట్టేడు.

రవి రెచ్చిపోతూ నన్ను తోస్తారురా, మీరు ఈరొని తోస్తార్రా. రేపు నేను సినిమాతీసి అందులో ఏసం ఏసే అప్పుడు

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!

## క్యాన్సరు విముక్తి



ఈమె నా భార్య. పేరు భారతమ్మ. వయసు 30 సం: సంతానం నలుగురు ఆడపిల్లలు. ప్రారంభదశలో కడుపులో విపరీతమైన నొప్పితో విరోచనాలు, వాంతులు ప్రారంభమయ్యాయి లేడీ డాక్టరుకు చూయించగా శస్త్రచికిత్స చేసింది. కడుపులో కంతులు కనబడ్డాయి. అది T.B. గా నిర్ణయించి చికిత్స జరిపారు. రాను రాను గడ్డ పెద్దగా తయారై కొబ్బరికాయంతగా పెరుగుతూవచ్చినది. క్యాన్సరు నిపుణులకి చూయించగా పరీక్షించి Abdominal Sarcoma అని నిర్ణయం అయింది. గడ్డ చాలా పెరిగిపోయినందుకు ఆపరేషన్ చేయలేమని కరెంటు ట్రీట్ మెంటు ఇచ్చారు. అయిన లాభం లేకపోయింది. ఆశ వదులుకొన్నాను. తుదకు చిక్కడపల్లిలో ఉన్న తాండూరు నివాసి డాక్టరు యం. బాబూరావుగారిని సంప్రదించి ఆయుర్వేద మందులు తీసుకోవడం జరిగినది. నాలుగు వారాలలోనే టెంకాయంత వున్న గడ్డ 75% కరిగిపోయింది. ఈ విధంగా పది వారాలు మందు వాడగా కడుపులోవున్న గడ్డ పూర్తిగా తగ్గిపోయినది నా భార్యను పరీక్ష నిమిత్తం ఇతర డాకర్స్ కి చూపించగా క్యాన్సరు లేనట్టు తెలిసినది. ఈ సంతోషవార్త పత్రికలలో స్టేట్ మెంటు యిస్తున్నాను. ఆయుర్వేద పద్ధతిలో ఇలాంటి భయంకరమయిన రోగాలు తగ్గుతాయని నేను హామీ యిస్తున్నాను.

ఇట్లు :

గూడెపు చంద్రయ్య, టీచర్.

ఇంటినెంబరు: 3–86, బుద్ వెల్.

రాజేంద్రనగర్, హైదరాబాద్

డాక్టరుగారి అడ్రసు :

**డా॥ యం. బాబూరావు,**

1-1-271/3, చిక్కడపల్లి, డి. ప్రూడెన్షియల్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎదుటి సందులో, హైదరాబాద్.

సంప్రదించు రోజులు:


ప్రతి గురువారము మరియు శుక్రవారము


నా సినిమా మీరు యిట్లా నే ఎగబడి సూస్తారా నేనేమో స్క్రీన్ మీదా మీరేమో థర్డ్ క్లాసు టిక్కెట్టులో. రవికి ఉల్లాసం కలగసాగింది తను యీరో అవుతాడు యీలాగే తా యిట్లానే తిన్నుకుంటూ సూస్తారు అప్పుడు ఎంత మజాగా ఉంటుందో. ఇంతలో ఎవరో "టిక్కెట్టు ఉందా" అంటూ అడిగాడు దగ్గరకు వచ్చి. రవి చెయి అతనికి తెలియకుండానె జేబులోకి పోయింది గుండె జల్లుమంది జేబులో టిక్కెట్టుకు ఉంచుకున్న రెండు రూపాయిలూ లేవు ఎవరో పొక్కెడిలా కొట్టేశారు రవి ముఖం పాలిపోయింది. అతనికి కాళ్ళు థియేటర్ నుంచి దూరం కాసాగేయి. ఈ రోజు తండ్రి బెల్టుతో బాదుతాడు.

దూరంలో మైదానం. మైదానం చుట్టూ చెట్లు. చెట్ల దగ్గిర పోగులు ఊరు తూన్న లాంతర్లో - పాములూ పురుగులూ తిరిగినా విషం ఎక్కువ పొడగని పావలాకి పేంసిసి కొన్న వేపతో అవసరం నేసిన పోపకత్తో - తాగేసినాళ్లు యీ మైదానం నించి ఎప్పుడు కదులుతారా - అని నిరీక్షించే శంకర్.

అతను కులాసాకు పల్లిక్ తాగి పొడిచే సిసి ఖాళీసీసాలను అక్కడనించి ఎత్తి అమ్ముకుంటాడు అందుకే అతని స్నేహితులు అతన్ని కలెక్టరు అంటూ పిలుస్తారు. ఆ పిలుపుకే పరవశం చెందుతూ వుంటాడు.

శంకర్ తండ్రి మార్కెట్టులో కూలిపని చేస్తాడు తల్లి పాచిపని చేస్తుంది వాళ్ళ




సారా సం అతని రూపాయీ అతనికి ముట్టలేదన్న కోపంతో.

నడుస్తూ నడుస్తూ కాంపవుండు గోడ మీద నించి రోడ్డుమీద పడుతున్న అడ్డసరం చెట్టు ఆకు తెంపేడు తండ్రి కొట్టే దెబ్బలకు అప్పుడప్పుడు తల్లి ఈ ఆకు పసరు వాడుకుంటుందని రవికి తెలుసు తొందరగా యింటికెల్లి తొందరగా దెబ్బలు తినడం ఎందుకు అని గార్డెను వైపు దారి తీసేడు.

గార్డెనులో తన సింహాసనం మీద కూర్చున్నాడు. అతని కళ్ళ ముందు మసక చీకట్లు ఆ మసక చీకట్లలో తన సినిమా. తన హీరో వేషం కనిపించలేదు వొళ్ళెరగకుండా బాదే తండ్రే కనిపిస్తున్నాడు.

* * *

రాత్రి తొమ్మిది గంటలు. ఊరికి

యింటికి వెళ్ళి వచ్చే తోవలో కాన్వెంట్ వుంది శంకర్ తల్లి రోజూ పని నుండి వస్తూ ఆనందంతో కేరింతలు కొడుతూ రంగుబట్టల్లో వున్న ఆ పాపలని చూస్తూంటే శంకర్ జీవితం వాళ్ళ మధ్యలో మొగ్గలా విచ్చుకోవాలని ఆశపడేది అందుకే భర్తతో పోరుపెట్టి "పిల్లాడ్ని స్కూల్లో ఏద్దాం" అంది.

"మనకు సదువూ స్కూలూ ఏందే" అన్నాడు.

భర్త మాటలికి కోపంతో అతన్ని నాలుగు దులిపి కొడుకుని కొత్త బట్టల్లో కాన్వెంటుకు యీడ్చుకుపోయింది వాడు "నాను పోనే" అంటూంటే కళ్ళల్లో కారం కుక్కుతా అని బెదిరిస్తూ

ఆ శుభ్రతా - ఆ శిక్షణా - ఆ చదువూ - తన ఆటలతో సాటిరాలేదు శంకర్ కి.

అందుకే వాడు "స్కూలుకి ఎలుతున్నా" అంటూ మోరీల దగ్గర ఆడుకునేవాడు.

వాడ్ని స్కూలుకు వెళ్ళేట్టు చేసేందుకు ఆ తల్లి తన్నింది. మాడ్చింది. వాతలు పెట్టింది. ఆఖరికి విసిగి స్కూలు మానిపించింది. "నేను సెప్పలేదే వాడికి సదువెందుకని" అని తండ్రి సంబరపడిపోయాడు. తన మాట నిజమైనందుకు.

శంకర్ స్వేచ్ఛ - వాడి తిరుగుళ్ళకూ - తగువులకూ దారి తీసింది. ఈ బాధలన్నీ వాడ్ని పనిలోకి పడేసి - దూరం చేసింది తల్లి.

శంకర్ రోజూ ప్రొద్దున్నే స్కూలుకి పిల్లల్ని దిగబెట్టేవాడు. సాయంత్రం ఇంటికి పిల్లల్ని చేర్చేవాడు. కొడుకు స్కూలుకి వెళ్ళరావాలన్న తల్లి కోరిక నెరవేరింది. కాని, ఆమె కోరుకున్న విధంగా కాదు.

రానురాను రాత్రి శంకర్ బాటిల్ కలక్షను కూడా మొదలుపెట్టేడు ఎప్పుడేనా సీసాల్లో మిగిలింది - వొక చోట చేర్చి "యిందే అయ్యా యియ్యాల నువ్వు కరీదైంది తాగే" అంటూ తండ్రికి అందించేవాడు.

త్రాగిన మత్తులో తేలికగా పేలుతూ వాళ్ళు వెళ్ళిపోతే గంపలో ఖాళీ సీసాల బరువుతో అక్కడనించి ఆఖరుకు వెళ్ళేది శంకర్ వొక్కడే.

* * *

సాయంత్రం అయిదు అయింది. గార్డెనులో ఎదురు చూస్తున్నారు హీరో గురించి మిగిలిన వాళ్ళంతా. వాచివున్న ముఖంతో హీరో వచ్చి తన సింహాసనం మీద కూర్చుంటూ ఆనందంతో "అలో" అంటూ షేక్‌హాండ్ యిచ్చాడు.

"ఏంది ఈరో సూటింగ్ మొదలు ఎట్టకుండానే మేకప్పుతో తిరుగుతున్నావేంటి" అన్నాడు గోల్డు సుర్యంటు

"ఇలన్‌తో ఫైటింగు అయింతర్వాత ఎట్టా వుంటానో సూద్దాం అని మేకప్పు ఏసుకొచ్చినాలే-ఎట్టావుందేంటి మేకప్పు?"

"అచ్చం సచ్చేటట్టు తన్నులు తిన్నాడిలా వున్నా వనుకో."

"ఇట్టా మేకప్పు వుంటేనే మన పిచ్చర్ యిట్టు అవుతుంది."

"రేపు మనం రోడ్డెంట నడిస్తే సినిమా వోల్లు అంటూ జనం ఎగబడ్తారు.

అందరూ సంతోషంతో నిజంగానే జనం తను చుట్టూ మూగినట్లు ఊహించుకో సాగేరు.

ఈ ఊహల్లో తండ్రి కొట్టిన దెబ్బల బాధే మరచిపోయాడు రవి.

# 1978 కాళయుక్త దీపావళి కథలపోటీ

# రూ. 2000/- బహుమతులు

కాళయుక్త (1978) దీపావళి సందర్భంగా ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తుందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. రచయితలు, రచయిత్రులూ దీపావళి కథల పోటీలో పాల్గొని మాతో సహకరించవలసిందిగా కోరుతున్నాము.

**మొదటి బహుమతి - రూ. 1,000/-**
**రెండవ బహుమతి - " 600/-**
**మూడవ బహుమతి - " 400/-**

*కథల పోటీలో పాల్గొనువారు పాటించవలసిన నిబంధనలు :*

- కథ తెలుగు జీవితానికి సంబంధించినదై వుండాలి. అనువాదాలు, అనుసరణలూ స్వీకరింపబడవు.
- కథ తమ స్వీయ రచన అనీ, అముద్రితమనీ వ్రాతపూర్వకమైన హామీతో సంతకం చేసి కథతోపాటు పంపాలి.
- కలం పేరు కాక తమ అసలు పూర్తిపేరు, చిరునామా యివ్వాలి.
- పోటీకి పంపిన కథలు తిప్పి పంపబడవు. స్టాంపులు అంటించిన కవర్లు కథతో పాటు పంపనక్కర్లేదు.
- 'ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక కాళయుక్త దీపావళి కథల పోటీకి' అని కవరుపై స్పష్టంగా వ్రాయాలి. పోటీలో బహుమతికి యోగ్యమైనవిగా ఎన్నుకునే విషయంలో ఆంధ్రజ్యోతి వారపత్రిక సంపాదకవర్గం నిర్ణయమే తుది తీర్పు. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
- బహుమతి పొందిన కథలూ, వాటి వివరాలూ దీపావళి సంచికలో ప్రకటిస్తాం. బహుమతికి ఎన్నుకున్నవేకాక, ప్రచురణకు యోగ్యమని భావించినవి ఎన్నుకుని వీలువెంబడిని ప్రచురిస్తాము.

*కథలు చేరవలసిన ఆఖరు తేదీ 1978 ఆగస్టు 31.*

ఎడిటర్ - ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,

పోస్టు బాక్స్ నెం. 712, విజయవాడ-520 010 కి పంపాలి.

—ఎడిటర్




"అయితే ఎప్పుడు ఎద్దాం అంటావ్ పిలిమ్" అన్నాడు గోల్డు మర్చంటు కొంచే సేపు కలల్లో విహరించిన తరాత.

"ఆ నాగేశ్వరరావు, రామారావు ఉన్నారు సూడు, ఆల్లు ఇప్పుడు సూటింగు చేసుకుంటున్నారు పిక్చర్ని. ఆల్లది అవడం ఏంటి, మనం మొదలుపెట్టడం ఏంటి.

"ఆల్ల దగ్గరకుపోయి మన పిక్చర్ అయే దాకా ఆగమంటే"

"ఆల్ల దగ్గరకు మనం పోతే- నాకంటే మీరే బాగున్నారు. మీరే నాబదులు ఏసం కట్టండి ఈ పిలిమ్‌లో. నేను దిగిపోతాను" అంటూ ఆ యాక్టింగ్ మానేస్తారు.

"అది యింకా మంచిది కదా యీరో. మనకు జల్దీ చాన్సు వస్తుంది?"

"అలా వొద్దురా గోల్డుమర్చంటూ మనం ఉండాలె నాగేస్సరావూ, రామారావు వుండాలె. ఇద్దర్నీ పబ్లిక్కు చూడలె. చూసి నాగేస్సరావు, రామారావు దగ్గరకు యీల్లంతా పోయి ఆడలెక్క మీరు యాక్టింగు చేత్తే చెయ్యండి. లేపోతే యిక ఏసం కట్టకండి" అనాల. అప్పటి దాకా నాగేస్సరరావుని, రామారావుని సినిమాలో వుంచుదాంలే."

"వారేయి కలెక్టరూ యీ మాటమీదే గొంతుక తడిపేయ్ యిస్కీతో" అన్నాడు దాదా. కలెక్టరు కుండలో సీసా ముంచి అందరికీ అందించేడు. మొదలే సినిమా నిషా బాగా ఎక్కిపోయిందేమొ- యిప్పుడు యింకా ఎక్కిపోకున్నట్లుంది. బాటిల్

మే 1978 బహుమతులు గెలిచినవారు

శ్రీ గోవిందరావు హాస్పేట (ఎ.పి)

శ్రీ సి. సి. వరోహభట్టాపారా (ఎమ్ పి) ఎంట్రీ ఫీజు లేదు

బహుమతులు : వాచ్, కెమెరా, టేప్‌రికార్డర్, రికార్డ్ ప్లేయర్, ప్రెషర్ కుక్కర్ (చిట్ పద్ధతిపై మా అభీష్టంపై ఏదో ఒక బహుమతి.) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి నోవ సూపర్ డీలక్స్ 3 బాండ్ ట్రాన్సిస్టర్ అమ్మకం ధర 135/-. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం న్యాయమైనది మరియు న్యాయరీత్యా చట్టబద్ధమైనది మరియు ఇది ముఖ్యమైన షరతుగల పోటీ. లేపోతే దీనిలో పాత్ర వహించవద్దు.

| | | |
|---|---|---|
| 6 | 11 | 4 |
| 5 | 7 | 9 |
| 10 | 3 | 8 |

సహాయమునకు 21

నిబంధనలు : తెల్లకాగితంపై నమూనాలో ఇవ్వబడిన రీతిగా గడులు గీసి 4 నుండి 12 వరకు గల అంకెలను ఒకసారి మాత్రమే వాడి ఎటు కూడినా మొత్తం 24 రావలయును. 2. బహుమతి గెలిచినవారు పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. 3. ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 4. మా కార్యాలయమునకు మొదటగా చేరిన ఎంట్రీకు స్పెషల్ బహుమతి ఇవ్వబడును. 5. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపండి. వివాదములు అలీఘర్ జ్యూరిస్‌డిక్షన్‌లో మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ : 24-7-78

MAYUR TRADERS (AJWV 24 ALIGARH-30.

నీట్‌గా కొట్టేస్తున్నా మనుకుంటూంటే.

గడియారం టంగున అరగంట కొట్టింది.

"పిచ్చరు గురించి పేపరోల్లు మాట్లాడేందుకు వొస్తామన్నారు. అని టైగర్ తల నిమిరి రవి బయలుదేరాడు" "యీ రోజు లైనులో నిలబడ్డప్పుడు వొక చేయి జేబులో వున్న రెండు రూపాయల మీద వుంచుకోవాలి అనుకుంటూ థియేటరువైపు పరిగెత్తసాగేడు.

* * *

రాత్రి పదిగంటలు. తట్టా చీపురుకట్టతో రాము బంగారం నగలు చేసే కొట్ల ముందు దుమ్ముని తుడిచి తట్టల్లోకి ఎక్కిస్తున్నాడు. అతను మట్టిలోంచి బంగారం పిండుతాడు. అందుకే అతన్ని స్నేహితులు గోల్డు మర్చంటూ అని పిలుస్తారు అలా పిలుస్తూంటే రేపటి తనని ఈ రోజే చూపించి నట్టయి పులకిస్తాడు రాము.

ప్రక్క కొట్లో ఊడ్చే యిద్దరూ-రెండు రోజులనుంచీ జ్వరంతో పడుకున్నారు. కాంపిటీషను లేకుండా. హాయిగా ఈ రెండు రోజులలాగే ఈ రోజూ అతను పనిచేస్తున్నాడు. ఇంతలో తీక్షణంగా గాలి వీచసాగింది. కొట్ల ముందునుంచి దుమ్ము కొట్టుకు పోసాగింది "వోరి కాంపిటీషనూ లేదనుకుంటే నువ్వు కాంపిటీషనుకొత్తున్నావా?" అని గాలిని చీదరించుకున్నాడు. ఇంతలో చినుకులు, చూస్తుండగానె పెద్దగా వర్షం. "ఈరోజు సీతోపనిలేదే" అంటూ చీపురుతో చెబుతూ- వర్షంతో "నా బంగారాన్నంతా నువ్వే తీసుకో" అంటూ ఇంటివైపు చకచక వెళ్ళిపోసాగేడు.

గుడ్డిదీపం వెలుతురు గుడిసె. వెచ్చగా పడుకున్న తమ్ముళ్ళు. ఉబ్బసంతో శ్రమపడే తల్లి. ఇంట్లో ఉంటే చాప మీదా, లేకపోతే ఆసుపత్రిలో యింజక్షను తీసుకుంటూ. ఆరోగ్యంగా ఎప్పుడైనా వుంటే బలహీనంగా ఉన్న చేతులతో వొక కాలూ, వొక చేయీ లేని ఆఖరి తమ్ముణ్ణి బలంగా ముద్దు ఆడుతూ. తన కాలాన్ని గడుపుతూ వుంటుంది.

రాము తల్లి దగ్గర కూర్చున్నాడు. ఇంతలో ఖంగు. ఖంగు అంటూ దగ్గుతూ వొత్తిగిల్లింది తల్లి. అంటే యింకొంచెం సేపట్లో ఆమె నిద్రలేస్తుందన్నమాట. నిద్రలేచి గుడ్డి వెలుతుర్లో ఊపిరి అతికష్టంమీద అందుకుంటూ రాత్రంతా గడిపేస్తుందన్న మాట.

గుడిసె అవతల ఎక్కువయిన వర్షం. ఈ వర్షాలు యిలానే యింకొన్నాళ్ళుఉంటే అమ్మకు ఆసుపత్రికి వెళ్ళి ఇంజక్షను

చేయించుకొనే బలం కూడా వుండదు. ఆలోచనల తోడుతో- రాత్రి గడచిపోతూంది రాముకి.

*     *     *

"ఏంది యియాల చాలా డల్లుగా ఉన్నావే యీరో "

"ఎంతో స్తలేదు. పిచ్చరేమో అయిదు లచ్చలవుతుంది. నా దగ్గరేమో నాలుగు లచ్చలే వుంది. పిచ్చరు ఆలీసం అయిపోతూందే, అని బాధగా వుంద "

"మేమందరమూ లేమా యీరోజు మిగిలిన లచ్చగానీ రెండు లచ్చలుగాని మేం ఏసేస్తాం. "ఏమంటావు దాదా" అన్నాడు గోల్లుమర్చంటు.

"పైసా అంటే పాడేస్తా కాని ఫేగర్ లేకుండా నేను సినిమాలో ఏసం ఎయ్యను" అన్నాడు దాదా.

హీరో ఆలోచిస్తున్నాడు

"పోనీ మనోడంతగా ముచ్చట పడ్తున్నాడు. మన దాదా బిల్డింగులో ఒక మూల పడుండే ఏసం ఫేగర్‌కి కట్టిద్దాంలే" అని అన్నాడు గోల్లు మర్చంటు

"ఒక మూలనా. నీయవ్వ మూలాగీలా అంటే ఆడిని చితక పొడుస్తా"

"దాదా ఫేగర్ని మన రెండో పిచ్చర్లో ఏసుకుందాం. ఈ పిచ్చరు యిప్పటికే పెద్దది"

"అంటే."

"పిచ్చర్‌లో యీరో యీరోయిన్ ఉండాలా, డాన్సు ఉండాలా, తాగే సీను ఉండాలా, పాటలు ఉండాలా, చివరకు మన ఫేటింగు ఉండాలా. రోడ్డుమీదా, కారుమిదా, కొండలమీదా, హెలికాప్టరుమీద. స్టీమరుమీదా. మన ఫేటింగు జరుగుతుందా. ఇంత పెద్ద సినిమా ఆయె. ఇందులో మన కలెక్టరూ. గోల్డు మర్చంటు ఇరికేందికే కష్టం ఆయె నీటీగర్ అంటే.'

గజ్జికుక్క గీరుకుంటూంది. దాదా గోకేస్తున్నాడు. ఇద్దరి దురదలమధ్యా ఉన్న ఆ వాక్క అవినాభావ సంబంధం వెలుగులో దాదా తన నిశ్చయం ఇంకా గట్టిబడ్డ

సంప్రదాయ మాధురి

## దార మకరందాలు

శ్లో॥ గుణదోషౌ బుధో గృహ్ణాన్। ఇందుక్ష్వేడా వివేశ్వరః।
శిరసాశ్లాఘ్యతా పూర్వం। పరంకంఠే నియచ్ఛతి॥

శివుడు గరళాన్ని కంఠంలో వుంచుకుని, చంద్రకళను శిరసున ధరించినట్లు, పండితుడైనవాడు పరుల దోషాలను లోపల వుంచుకొని గుణలేశాలను శిరసున వహిస్తాడు.

కంఠస్థం చేయాలి

నాణ్యత మా తయారీ! ఖ్యాతి తెచ్చినది భారత ప్రజలు!!


IS: 4964
ISI
EMERALD



CHAMPION
(Regd)

ఉత్పత్తిదారులు : ఛాంపియన్ నిట్టింగ్ కంపెనీ
తిరుపూర్-638602 (తమిళనాడ్)
ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు : ప్రభాకర టెక్స్‌టైల ఏజన్సీస్
వస్త్రలత 133, విజయవాడ
నటకల వేణుగోపాల్, చిత్తూరు (చిత్తూరు జిల్లాకు మాత్రమే)

ఛాంపియన్
బనియన్‌లు
ఆనందానికి
అనుభూతులు



వా. లా "షుగర్ లేకపోతే నేను లేను.

"సరే షుగర్ని అనుకుందాం. సినిమా మొదటినించి ఆఖరివరకూ షుగర్ అట్లా స్క్రీన్ మీద గోక్కుంటూనే వుంటుంది చాలా."

"ఆ అట్లా చెప్పు అంటూ వారేయ్ కలెట్టరూ ఈ రోజు స్కాచ్ పోయకుండానే పంపేస్తివి కదరా"

"రేప సీన్లో పన్నేసుకుంటేనే నేను స్కాచ్‌పోత్తా"

"ఎట్టాగంటే అట్టా తగలడు స్క్రీన్‌మీద కాని నాకుమాత్రం జేగీ వొక పెగ్గియ్య అన్నాడు దాదా.

*   *   *

దాదా యిల్లు లోకల్ రైల్వే స్టేషన్ లెవల్ క్రాసింగ్ దగ్గర. తండ్రి రైల్వేలో గాంగ్ మెన్. అతని జీతం - అతని కటింగ్‌లకూ. వడ్డీలకూ పోను - యింటికి వొకపూట భోజనానికి సరిపోతుంది.

అతని మీద అతని విధవ అప్ప చెల్లెల్లూ- తన ముగ్గురు పిల్లలూ- వయసు కోరికల మధ్య వయస్సు పెళ్ళాం ఆధారపడ వున్నారు. రోజూ వచ్చే లోకల్ వీళ్ళకు రైలింజనులోంచి - వేడినీళ్ళు పోస్తుంది.

దాదా కుక్క షుగర్ అందరి ప్రక్కల్లో దొర్లుతూంటుంది- దాని పుణ్యమా అంటూ దాని గజ్జి అందరికీ అంటుకుంది. దాదా నిద్రలేచేటప్పటికి పన్నెండు గంటలవు తుంది. లేస్తూనే షుగర్ని ముద్దాడి-బకెట్‌తో యింజను ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తుంటారు ఇంజను డ్రయివరు ఇచ్చిన నీళ్ళతో షుగర్ని శుభ్రంగా తోమి తోమి నీళ్ళు పోస్తాడు. తరువాత తండ్రి పంచతోనో- తల్లి చీరతోనో యిది కనపడకపోతే కంటికి ఏం కనపడితే దాంతో దాని వొళ్ళు శుభ్రంగా తుడుస్తాడు.

వాడికి అలా చెయడం ఒక ఆనందం. ఆ ఆనందంలోనే. తను స్నానం చేయడం అప్పుడప్పుడు మరచిపోతుంటాడు.

*   *

ఆరోజు సాయంత్రం అందరూ గార్డెనులో కూర్చున్నారు.

హీరో సింహాసనం ఖాళీగా వుంది గోల్డు మర్చెంటు తాము తియబోయే పిక్చరు గురించి ఆలోచిస్తున్నాడు. దాదా హీరోతో ఎలా ఫైట్ చేయాలా అని ఊహిస్తున్నాడు. కలెక్టరు రేప్ సీన్లో విహరిస్తున్నాడు

గడియారం అయిదుగంటలు కొట్టింది. సింహాసనం ఖాళీగా ఉంది

అందరి మనసుల్లో షూటింగు హీరో గురించి నిలబడిపోయినంత ఆందోళన నిముషం నిముషం - అందరికళ్ళు గేటు వైపే మళ్ళుతున్నాయి

గడియారం ఆరుగంటలు కొట్టింది. అందరూ లేచారు నిశ్శబ్దంగా. అందరూ సినిమాహాలువైపు బయలుదేరారు. అక్కడ అగ్రశ్రేణి నటులు వొసారస జనం విశేషంగా ఉన్నారు. అందరూ అభిమానించే తెలుగు నటుడు అందరికీ నమస్కరిస్తూ కారు దిగుతున్నాడు. వీళ్ళు థియేటర్ కాంపౌండులోకి వెళ్ళేటప్పటికి. కాని వీళ్ళు అతన్ని చూడలేదు. తమ హీరో గురించి వెతుకుతున్నారు. అతనిరాయి ఒక మూల కనిపించింది కాని హీరో కనిపించలేదు.

ఎంత కష్టం వచ్చినా ఎన్ని బాధలోవున్నా తమ స్వర్గ సీమల్లో ఒక్క అరగంట అయినా విహరించుకొనేందుకు వొచ్చే హీరో ఈ రోజు రాలేదంటే? అందరూ అతని యింటికి నడిచేరు.

నులక మంచంపై మగతగా పడుకున్న హీరో-

గాలికి రెపరెపలాడే దీపంకాంతి,రంగులు మారే అతనిముఖం మారుమూల వంట పనిలో వున్న వాళ్ళమ్మ.

"యిరో" అనె ముగ్గురి పిలుపూ.

అతను కనులు తెరిచి అందర్నీ ఒకసారి పలకరించి చాపను చూపిస్తూ "కూర్చోండి" అన్నాడు. .

అందరూ కూర్చున్నారు.

"రాక రాక మా యింటికి వచ్చేరు. ఈ రోజు పనోల్లు అంతా లీవ్ తీసుకున్నారు. లేకపోతే చికెన్ తినిపించేవోడిని

యియాల నువ్వు ఎందుకు తినిపియ్యాలి ఇయాల మన గోల్డు మర్చెంటు తినిపియ్యాల. సినిమావోడయ్యిండి. వాని బర్త్‌డే ఎటా చెయ్యాల! అదేంది ఆ వాట్ తెవాల ఈరోజు, అంటే వాడు చనాలమీద తెప్పించేసిండు, నీ గురించి చూసి చూసి యింక రాకపోతే ఏంట అని మేము వొచ్చేసినాం, ఇక తెరుద్దామా వాట్" వాళ్ళ


# నివేదిత- మాసపత్రిక

లతగారి సరికొత్త నవల. శ్రీశ్రీ. ఆరుద్ర. డా॥ సినారె, కృష్ణశాస్త్రి వంటి ప్రముఖుల ఉత్తేజకరమైన గేయాలు - కొమ్మూరి వేణుగోపాల్, పాలగుమ్మి పద్మరాజు కథలతో, మౌలికమైన వ్యాసాలు, ఇంకా అనేక ఇతర శీర్షికలతో తొలి సంచిక ఆగస్టు ఒకటిన వెలువడుతోంది.

ఎడిటర్, నివేదిత,

206/1 రంగరాజాపురం రోడ్.

మద్రాసు_600 024.



మే 1978 బహుమతులు గెలుపొందినవారు

శ్రీ ఎన్. ఎ. అశిరాజా, మద్రాసు, శ్రీ పంచనన్‌దాస్ కలకత్తా     ఎంట్రీ ఫీజు లేదు

బహుమతులు ; వాచ్, కెమెరా, టేపరికార్డర్, రికార్డుప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టరి (చిట్ పద్ధతిపై ఏదైనా ఒక బహుమతి మా అభీష్టంపై) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి . అమెరికన్ డిజైన్ లేక అష్టసిల్క్ ప్రింటెడ్ చీర 60 రూపాయలకు ఇది అమ్మకం అభివృద్ధి పథకం ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది మరియు చట్టబద్ధమైనది. మరియు ముఖ్యమైన షరతు లేకపోతే ఇందులో పాత్ర వహించవద్దు.

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

నిబంధనలు : తెల్లకాగితంపై 6 నుండి 14 వరకు అంకెలని ఒకసారి మాత్రమే వాడి ఎటుకూడినా మొత్తం 30 వచ్చునట్లుగా వేయవలయును 2 బహుమతి గెలిచినవారికి పోస్టేజి. ప్యాకింగ్ ఫీజు చెల్లించుటకు తెలియపర్చబడును. 3 ఒక కుటుంబము ఒక ఎంట్రి మాత్రమే పంపాలి. 4 మొదటగా మా ఆఫీసుకు చేరిన మొదటి ఎంట్రీకు స్పెషల్ బహుమతి ఇవ్వబడును. 5 ఎంట్రీలు హిందీ. ఇంగ్లీషులో మాత్రమే పంపాలి వివాదములు అలీఘర్ జ్యూరిస్ డిక్షన్‌లోనే.

సహాయమునకు 27

ఆఖరి పోస్టింగ్ తేది : 23-7-78

ATLAS TEXTILES (AJWV-30) P. B. No. 95, Aligarh-202001.

అభిమానానికి కళ్ళల్లో నీళ్ళు తిరిగినంత పనయింది

రవి గొంతుక పూడుకుపోతూంటే మనోడు పుట్టినరోజుగా యియాల ఇంత పెదోడు పుట్టినరోజు యీ సిన్న బిల్డింగు లోనా. రేపే వొక పెద్ద బిల్డింగు కొని అందులో చేసుకుందాం అప్పుడు వాటిల మీద వాటిలు తెసుద్దాం ఎట్టా చేద్దాం అనుకున్నావ్ అందరూ ఎడివాల అట్టా చేసుకుందామ్ అన్నాడు

"ఇయాల యిక్కడ చేసుకుందాం-రేపు కొత్త బిల్డింగులో. యియాల యిక్కడ చేసుకున్నట్టు వోరికీ చెప్పొద్దు - అయినా సీసా చేతిలో వుంచుకొని వోపెన్ చెయ్యకపోవడం మన పొజిషన్‌కె యిన్సల్ట్" అని సీసాని దగ్గరకు తెస్తూ నువ్వు మొదలెట్టు యీరో వొకటే సిప్పుకు అంతా కాలీ చేసేసు అంటూ దగ్గరకు తెచ్చాడు హీరో వద్దనలేకపోయేడు అప్పటికే అతని నోట్లో పోసేసేడు. వాళ్ళు నోట్లో పంపగానే.

అతని గొంతుక పిసికేసినట్టయి ఊపిరి స్థంభించి ముఖం నీలం అయిపోయి ప్రాణం పోయేంతగా కాళ్ళూ చేతులూ విలవిల కొట్టుకున్నాడు.

గోల్డుమర్చంటు కంగారుగా హీరో ఛాతీని రాస్తూ "ఈరో యిదేంది ఆలా అయిపోతివి ఒక్క పెగ్గుకే" హీరో భయంగా చూసేడు. అతని నోటలో తడి లేదు పొడిగావున్న మాటలతో "నన్ను పెమించు ఈ రోజు గోల్డుమర్చంటూ" రేపు పెద్ద బిల్డింగు పార్టీలో ఎట్టా తాగుదాం ఎట్టా తాగుదాం" అంటూ అలసటగా కళ్ళు మూసుకున్నాడు.

"యీరో నువ్వు అలసిపోయేవ్ ఈ రోజు రెట్టు తీసుకో రేపు కలుద్దాం" అన్నారు వాళ్ళు.

మర్నాడు సాయంత్రం అయిదుగంటలు. అందరూ హీరో ఇంటికి వచ్చారు "పిచ్చి కుక్క కరిసె - ఆసపత్రిలో ఏసింరు" అన్నారు పక్కింటివాళ్ళు.

ఆసుపత్రిలో మంచంమీద పీక్కుపోయిన ముఖంతో - లోతుకుపోయిన కళ్ళతో - అలసిపోయి - బలహీనంగా ఉన్నా - చిరునవ్వుతో - "మన యూనిట్ అంతా వచ్చేసింది. ఏరోడ్రోమ్‌కి నేను పై అయిపోతున్నట్లు. మీకు చెప్పకపోతే ఎట్టా" అని సెక్రటరీకి పోనుచేసి మిమ్మల్ని ఏరుపోర్టుకి రప్పించమన్నా నాకు ఆలిపుడ్ నించి పిలుపొచ్చింది. రేపీస్ డేరెక్టరట -

## గాథావళి :

# ఆత్మ – సమస్య

భారతదేశంలో నియమింపబడ్డ యమలోకపు గూఢచారి తన మొదటి రిపోర్టు యిలా వ్రాసి పంపాడు. ఆకాశాన్నంటే అధిక ధరలవల్ల యిక్కడ సామాన్య మనిషి క్రమపద్ధతిలో చాలిపోతున్నాడు సరుకరాల కొరతవల్ల శవాల్ని దహన సంస్కారం కూడా చెయ్యకుండా వున్నారీ మనుషులు. ఈ కారణంగా రోజూ ఎన్నో అపవిత్ర ఆత్మలు యమలోకంలో ప్రవేశిస్తున్నాయి వేగంగా ఈ సమస్యను పరిష్కరించకపోతే యమపురవాసులంతా ఒకనాటికి చాలా యిక్కట్లు పడవలసి వస్తుంది. అందరూ మూర్ఖులు. మందబుద్ధులై పోయే ప్రమాదం ఏర్పడుతుంది.



ఈ విషయంపై యమధర్మరాజు మంత్రి మండలిని సంప్రదించి యిలా తీర్మానించారు. ఇకముందు యమదూతలు యమపాశం విసిరేటప్పుడు ప్రతి శవం దగ్గర ఓ పీపాడు కిరసనాయిలు ఉంచుతూ ఉండాలి

కొన్నాళ్ళు పోయాక. భారతదేశంనుంచి వచ్చిన రిపోర్టు యమధర్మరాజుని మరల కలవరపెట్టింది.

రిపోర్టులో యిలావుంది. యమలోకంచేరే అపవిత్ర ఆత్మల సమస్య మునుపటిలానే వుంది

భారతదేశం మొత్తంమీద సామాన్య మనిషి చావుకి అతని బంధువులు ఎంతో సంతోషిస్తున్నారు

కిరసనాయిలు పొయ్యి వెలిగించడానికి సామాన్య జనమంతా ఉపయోగిస్తున్నారు.

మూలం : కాళిదాస్ సేన్

అనువాదం కాలపు కూర్మావతారం

నన్ను పిలుస్తున్నాడట అని గోల్డు మర్చంటూ "దగరకిరా" అంటూ తలకింద ఉన్న మూటను చేత్తో చూపిస్తూ "ఇందులో నాలుగు లచ్చలున్నాయి. యీరో లేకపోయినా యిలన్‌తో సినిమా తీసేయండి."

"యీరో నువ్వు పోవద్దు మమ్మల్ని యిడిసి"

"పెద్దడేరెక్టరు పిలుస్తూంటే ఎల్లకపోతే ఎట్టా? ఆ నాగేస్సరరావు రామారావు చెప్పండి ఇక ఆల్లకు కాంపిటీషను లేదంటూ అని గోల్డుమర్చంటు బర్త్ డే ఇయాల చేయాలిగా. వాట్ ఓపెన్ చెయ్యండి. నేను పోయేముందు "ఒక పెగ్ ఏసుకుందాం" అని కలెక్టరూ ఆకరి పెగ్‌సి "ఏమంటారు"

"వన్ ఫర్ ది రోడ్"

"ఆ దానికే బేగీ తాగుదాం—తే. ఏమలేదు"

కలెక్టరు సీసాని దగ్గరకు తెస్తున్నాడు. హీరో భయంగా చూస్తూ 'వద్దు' అని చెప్పబోయేడు కాని అతని నోటనుంచి మాటలు రాలేదు. ఏదో వింతగా శబ్దాలు. నల్లనైన ముఖం బయటకు వస్తున్న నాలుక. సీసా దగ్గరకు వచ్చేసింది చేతులతో బలంగా తోసేసేడు అతనిలో ఫిట్లు మొదలు కాగెయి

అంత అవస్థలోనూ అతని చేయి వీడ్కోలు యిస్తున్నట్టు లేచింది

హీరో. ఫైట్ అనంతంలో. మొదలయింది.

★

పసిగుండె పగిలింది.

వాట్ కారిపోయింది.

